### డిఎంఅండ్‌హెచ్‌ఓను కూడా సాగనంపండి!

# ఎమ్మెల్యేలకు భలే కాలక్షేపం!

రాష్ట్రమంతటి వలెనే నెల్లూరులో కూడా అధికారుల బదలీల గోల నడుస్తున్నది. జిల్లా ఎమ్మెల్యేలకు వేరే పనే లేదు. ఏదో ఒక అధికారి బదలీ విజ్ఞప్తి పట్టుకుని తిరగడమే వారికి కాలక్షేపంగా వుందిప్పుడు. కలెక్టర్, ఎస్పీల బదలీలతో మొదలైంది ఈ హడావుడి. అయితే ముఖ్యమంత్రి ఈ ఇద్దరు ఉన్నతాధికారుల విషయంలో ఎమ్మెల్యేలకు పెద్దగా అవకాశం ఇచ్చినట్లు కనపడలేదు. ఎవరితోనూ సంప్రదించకుండా నేరుగా ఉత్తర్వులు వేశారని వినికిడి. పాత అధికారులందరినీ మార్చమని మాత్రం ఆనం రామనారాయణరెడ్డి, విష్ణువర్ధనరెడ్డి ముఖ్యమంత్రిని కోరారని చెప్తారు. అంత వరకు మాత్రమే వారి మాట విని, కొత్త నియామకాలలో నిర్ణయం తాను తీసుకున్నట్లున్నాడు ముఖ్యమంత్రి. అయితే తతిమా అధికారుల విషయంలో పరిస్థితి వేరుగా వుంది. అందులో కీలకమైనది - జిప సిఇఓ బదలీ. ప్రస్తుత సిఇఓ టి.కె.గిరీష్‌ను మార్చమని దాదాపుగా అందరు ఎమ్మెల్యేలు కోరారు. కాని కొత్తగా నియమించే విషయంలో మాత్రం ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఒక వర్గం వారు విశ్వనాధరెడ్డి పేరు చెప్తే, మరొక వర్గం వీరభద్రరావు అనే పేరు చెప్పింది. ఇద్దరి మధ్య రాజీ కుదిరే వరకు ఉత్తర్వులు వేయడానికి సందేహించాడు పంచాయతీరాజ్ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి. దానితో విషయం ముఖ్యమంత్రి వరకు వెళ్లింది. చివరకు ఏమి మాట్లాడుకున్నారో, ఎట్లా సర్దుకున్నారో తెలియదు కాని విశ్వనాధరెడ్డిని కొత్త సిఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే దినపత్రికలు అంచనా వేసినట్లు ఇందులో ఎవరి

> **జిల్లా అధికారుల బదలీ పత్రాలు పట్టుకొని తిరగని ఎమ్మెల్యే లేడు: డబ్బుకు అమ్ముడుపోక పోవడం ఒక్కటే గుడ్డిలో మెల్ల.**

ఆధిక్యతా లేదు. నిర్ణయం ఆలస్యం జరిగే కొద్దీ పాత సిఇఓ వల్ల ఎదురౌతున్న ఇబ్బందులు, జరుగుతున్న దుష్ప్రచారాలు తట్టుకోలేక ఎమ్మెల్యేలే ఒకరికొకరు సర్దుక పోయినట్లున్నారు. ఈలోగా ఎంత గందరగోళమో చెప్పనే లేము. ఎటూ తనకు బదలీ తప్పదని తెలిసిన గిరీష్ గారు జిపకు మిగిలిన కాస్తంత పరువు కూడా పెన్నలో కలిపేశారు. ఛేర్మన్ మీద ఆయన, ఆయన మీద ఛేర్మన్ పితూరీలు చెప్పుకుంటూ గబ్బుపట్టి పోయారు. పాత సిఇఓ సృష్టించిన గోల్మాల్ వ్యవహారాలను సరిదిద్దడానికి కొత్త సిఇఓకు చాలా సమయమే పడుతుంది.

నెల్లూరు, కావలి, గూడూరు ఆర్డీవోలు కూడా బదలీ అయ్యారు. ఒక్కొక్క స్థానానికి ఒక్కొక్క కథ నడిచింది. కావలికి మొదట ఒక మహిళా అధికారిణిని నియమించాలని నిర్ణయించాడు రెవెన్యూ మంత్రి. అయితే ఆ ప్రాంతంలోని ఎమ్మెల్యేలు నలుగురు కూడా తమకు చెప్పకుండా బదలీ తలపెట్టినందుకు ఆయన మీద విరుచుక పడ్డారు. ఆ ఒత్తిడి తట్టుకోలేక చివరకు రెవెన్యూ మంత్రి బదలీ ఆలోచన మానుకున్నారు; పాత ఆర్డీవోనే కొనసాగిస్తున్నారు. గూడూరు ఆర్డీవో మార్పు విషయంలోనూ ఇంచుమించు ఇదే జరిగింది. పాత ఆర్డీవో కత్తి సుబ్రహ్మణ్యంరెడ్డి మహా ముదురు అని పేరు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆయన చేసిన అరాచకాలు అన్నీ ఇన్ని కావు. దానితో ఎన్నికలు ముగియగానే ఆయన్ను మార్చాలని ప్రతి కాంగ్రెస్‌వాది కోరాడు. అయితే కొత్త ప్రభుత్వం రాగానే ఆయన తీరు కూడా

తొరవ 7వపేజీలో

# ఇళ్ల దగా బాధితులు వందల సంఖ్యలో వున్నారు!

తీగలాగితే డొంక కదలడం అంటారే - అట్లా వుంది అనికేపల్లి ఇళ్ల దగా వ్యవహారం. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీమతి పనబాకలక్ష్మి అనికేపల్లి గ్రామంలో శంకుస్థాపన చేసిన పథకం ఒట్టి దగా కోరుదని 'జమీన్‌రైతు'లో వార్తలు రాగానే - ఎక్కడెక్కడినుంచో ఇటువంటి దగాకి గురైన బాధితులు వచ్చి తమ బాధలు చెప్పుకుంటున్నారు. అనంతపురం జిల్లా తాడిపర్తి, చిత్తూరు జిల్లా, కర్నూలు జిల్లా, ప్రకాశం జిల్లాల నుంచి పలువురు మా కార్యాలయానికి వచ్చి తామెట్లా మోసపోయిందీ వివరించారు. మరీ విచిత్రం ఏమిటంటే - మంత్రిగారు శంకు స్థాపన చేసిన అనికేపల్లి గ్రామానికి కూతవేటు దూరంలోని కల్లూరుపల్లి గ్రామం నుంచి కూడా కొందరు బాధితులు వచ్చారు. నెల్లూరు శివార్లలోని ఈ గ్రామంలో మొన్న మార్చి నెలలోనే ఇదే సంస్థ ఇళ్ల పథకానికి శంకు స్థాపన చేసిందట. ఇదే మెలిన్‌మిషన్ చర్చి బిషప్ ఆనందరాజ్ గారు ఇక్కడ తానే స్వయంగా భూమి పూజ చేశారట. 200 మందికి, ఒక్కొక్కటి రెండు లక్షల ఇరవై వేల రూపాయల లెక్కన ఇళ్లు కట్టిస్తామని నమ్మబలికారట. జోసెఫ్ మోసెస్ అనే బాధితుడు ఈ గ్రామంలో ఆనందరాజ్ మోసపు వలకు చిక్కాడు. తాము కోరిన ఐఎండి కడితే, ఆరు కోట్ల రూపాయల ఇళ్ల నిర్మాణం పని ఇప్పిస్తామని నమ్మబలికి; ఆ మేరకు ఒక అగ్రిమెంటు కూడా చేసి, ఆరు లక్షల ముప్పై వేల రూపాయలు దండుకున్నారట. కొంత కాలం గడిచిన తర్వాత ఇళ్ల పని మొదలు పెట్టడానికి అడ్వాన్స్ అని చెప్పి అతడికి 50 లక్షల రూపాయల చెక్కు ఇచ్చారు. అంత పెద్ద మొత్తం


> **ఇటువంటి వంచకులతో కేంద్ర మంత్రికి సంబంధాలుండడం దురదృష్టకరం; ఈ తప్పుకు ప్రజలకు క్షమాపణ చెప్పడం బాగుంటుంది.**

చేతికి వచ్చిందనే ఆనందం పాపం మోసెస్‌కు నాలుగు రోజులు కూడా నిలువలేదు. ఆ చెక్కును బ్యాంకుకు పంపితే అది ఒట్టి చిత్తు కాగితం అని తేలింది.

ఆనందరాజ్ కల్లూరుపల్లికి వచ్చినప్పుడు తాము త్వరలో మరొక 600 ఇళ్లు కట్టించబోతున్నామని ప్రకటించి, మరికొందరు కాంట్రాక్టర్లను ఆహ్వానించాడట. ఆ మాటలు నమ్మి ఒక బ్యాంకు

తొరవ 6వపేజీలో


## ఉత్తరక్రియలు



న జాయితే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః
అజో నిత్య శ్శాశ్వతోఽ.. యం పురాణో న హన్యతే హన్యమానే శరీరే॥

( ఆత్మ పుట్టునది కాదు, మరణించునది కాదు. ఒకప్పుడుండి మరియొకప్పుడు లేకపోవునది కాదు. పూర్వము లేనిదై యిపుడు నూతనముగ వచ్చినదియు కాదు. ఆత్మ నిత్యమైనది. శాశ్వతమైనది పురాతనమైనది. దేహము చంపబడినను, ఆత్మ చంపబడదు. -గీత )

మాతండ్రి గారైన

**శ్రీ వేణుంబాక విజయకుమార్‌రెడ్డి గారు**

తేది 13.7.2004 మంగళవారం పరమపదించారు.
వారి పవిత్రాత్మకు శాంతిని కలుగచేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

20.7.2004 మంగళవారం రాత్రి నిలుపు
21.7.2004 బుధవారం పెద్దకర్మ

నెల్లూరు కొండాయపాలెం ఇన్‌ఫెంట్ జీసెస్ స్కూలు ఎదురుగా
మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

కుమారుడు - కోడలు
**వేణుంబాక వెంకట దశరథరామిరెడ్డి - సోనియా దీప్తి**

భార్య
**వేణుంబాక సుశీలమ్మ**

కుమార్తె - అల్లుడు
**కౌసల్య - బిలిశాల సుబ్బారెడ్డి**

తమ్ముడు - మరదలు
**వేణుంబాక రవీంద్రనాథ్‌రెడ్డి - ఝాన్సీ**

జననం
28-02-1947

మరణం
13-07-2004

## కాలక్షేపం

2వ పేజీ తరువాయి

మారిపోయింది. ఎంత దుర్మార్గంగా తెలుగుదేశాన్ని సమర్థించాడో అంతే దుర్మార్గంగా మాకు మద్దతు పలుకుతున్నాడని డివిజన్ కాంగ్రెస్‌వాదులకు హామీ ఇచ్చారట. దానితో అందరూ కలిసి ఆయన్నే కొనసాగించాలని పట్టుబట్టారు. కాని హైదరాబాద్ స్థాయిలో ఏమి జరిగిందో తెలియదు కాని వున్నట్లుండి ఒక యువ ఐఏఎస్ అధికారిని ఇక్కడ నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎమ్మెల్యేలతో సంప్రదించకుండా తీసుకున్న నిర్ణయం ఇది. గూడూరు స్థానం కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలిసిన వెంకట్రామరెడ్డి అనే అధికారి ఈ హడావుడిలో ఆనం రామనారాయణరెడ్డి సిఫార్సు తీసుకుని నెల్లూరులో నియామకం పొందాడు. రెండవ కంటికి తెలియకుండా జరిగి పోయింది ఈ బదలీ.

జిల్లా స్థాయిలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, అడిషనల్ ఎస్పీ, జిల్లా సహకార శాఖాధికారి వంటి స్థానాలకు ఎమ్మెల్యేలు తలా ఒక పేరు సిఫార్సు చేశారు. అయితే తమలో తాము ఇట్లా విడి విడిగా వ్యవహరిస్తే మంత్రులు చెప్పిన మాట వినడం లేదని భావించి అందరూ కలిసి ఒకే పేరు చెప్పే పద్ధతి అలవాటు చేసుకున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క అధికారి కోసం తతిమా ఎమ్మెల్యేల చేత సంతకాలు చేయించుకుంటున్నారు. అసెంబ్లీలో ఇదొక తమాషా ఆట అయిపోయింది. ప్రతి ఎమ్మెల్యే దగ్గరా ఏదో ఒక సంతకాల కాగితం కన్పిస్తున్నది.

అయితే ఒక్క విషయం - తతిమా జిల్లాల్లో వలె నెల్లూరు ఎమ్మెల్యేలు ఎవరు కూడా బదలీలకు ధరపెట్టి సీదానికి దిగడం లేదు. రాజకీయంగా తమ ఆధిక్యత చాటుకోవాలనే తాపత్రయం తప్ప ఎవరు కూడా బదలీలను అమ్ముకునే ప్రయత్నం చేయడం లేదు. తతిమా జిల్లాలలో అధికారి పరిధిని బట్టి ఒక్కొక్క బదలీకి రెండు నుంచి పది లక్షల వరకు రేటు పలుకుతున్నాదట. నెల్లూరు ఎమ్మెల్యేలలో అటువంటి వారు ఎవరూ లేక పోవడం గుడ్డిలో మెల్ల.

అయితే జిల్లా వైద్యాధికారి కోదండపాణి విషయంలో మాత్రం ఈ నియమం తప్పినట్లు తెలుస్తున్నది. కోదండపాణి ఎటువంటి వాడో ఆ శాఖలో క్రింది నుంచి పైవరకు ప్రతి ఒక్కరికీ తెలుసు. డిఎంహెచ్ఓ హోదాను వీధి స్థాయికి తెచ్చిన పురుష పుంగవుడాయన. ఒక్క కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలోనే ఆయన హయాంలో మూడున్నర కోట్ల రూపాయల గోల్మాల్ జరిగిందని ఆరోపణ వుంది. జిల్లాలో 35వేల ఆపరేషన్లు జరిపించామని ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి కోట్ల రూపాయలు దిగమింగినట్లు చెప్తున్నారు. వాస్తవానికి పది పదిహేను వేల ఆపరేషన్లు కూడా జరగలేదని; తతిమావన్నీ తప్పుడు పేర్లేనని తెలుస్తున్నది. ఒక్కొక్క ఆపరేషన్‌కు ప్రభుత్వం వెయ్యి రూపాయల విరాళం ఇస్తుంది. అందుకోసమే ఈ తప్పుడు పని. దీనిపై విచారణ జరిపితే జిల్లాలో చాలా మంది పిహెచ్‌సి డాక్టర్లకు ఉద్యోగాలు పోవడం ఖాయమని చెప్తున్నారు. ఇది కాక తన శాఖలో ఎక్కడ ఒక్క రూపాయి దొరికినా వదలి పెట్టకుండా జేబులో వేసుకోవడంలో కోదండపాణి గారు ఘనాపాటి అని పేరు. నర్సులు, ఎఎన్ఎంల బదలీలకు కూడా ధర పెట్టి వసూలు చేస్తాడని; డాక్టర్లు సెలవు కోరినా డబ్బు ఇవ్వనిదే మంజూరు కాదని చెప్తారు. ఇటీవల కేంద్ర మంత్రి నెల్లూరు పర్యటనకు వచ్చినప్పుడు ఏర్పాట్లని చెప్పి ఒక్కొక్క పిహెచ్‌సి దగ్గరా ఐదువేల లెక్కన పెద్ద మొత్తం దండాడట. అందులో ఎంత ఖర్చు పెట్టారో, ఎంత దిగమింగారో ఎవరికీ తెలియదు. ఇంత అవినీతిపరుడైన అధికారిని ఇక్కడ నుంచి బదలీ కాకుండా చూడడానికి ఒక కాంగ్రెస్ నేత అభయ హస్తం ఇచ్చినట్లు వినికిడి. అందుకు ఆయన ఏడు లక్షల రూపాయల లంచం కూడా ముట్ట చెప్పాడట. ఈ వార్తలో ఎంత వరకు నిజం వుందో మాకు తెలియదు కాని, ఈ అధికారిని డిఎంహెచ్ఓగా కొనసాగిస్తే మాత్రం జిల్లాలో ప్రభుత్వం పరువు మిగలదన్నది మాత్రం నూటికి నూరుపాళ్లు నిజం. జిల్లా ఎమ్మెల్యేలు దీనిపై దృష్టి పెట్టవలసిన అవసరం చాలా వుంది.

## రెడ్డి రాజ్యం

మొదటి పేజీ తరువాయి

భయం వుంది. తన కోరిక తీర్చనందుకు ముఖ్యమంత్రిపై అలుక పూనివున్న మూర్తి గారు ఈ కేసుని ఇట్లా తీర్చుకుంటున్నారు. కాంగ్రెస్ నేతలు ఎవరు ఏ పని మీద ఫోన్ చేసినా పెడసరంగా సమాధానాలు చెప్తున్నారు. చంద్రబాబుకు సన్నిహితులైన పలువురు ఇతర ఐఏఎస్ అధికారుల తీరు ఇట్లానే వుంది. ఈ సమస్యను ఎట్లా ఎదుర్కొంటారో, ఇటువంటి అధికా రులను ఎట్లా అదుపు చేస్తారో వేచి చూడవలసి వుంది.

## బాతాఖానీ క్లబ్బులా

5వ పేజీ తరువాయి

ఈ టిసి సెంటర్లలో టీచర్లు ఏదైనా నేర్చుకొంటారు అంటే అదీ లేదు. ఈటిసి సెంటర్లలో జరిగే తంతు ఏమిటంటే ఒక టీచరు పక్క టీచరుతో ఎలాగుంది సార్; మీ రొయ్యల గుంటల వ్యాపారం అనడిగితే దానికి బదులుగా మరో టీచరు ఏమి గుంటలు లెండి మీ చీటీల వ్యాపారం బాగుందా అని అడగటం కనిపిస్తుంది. ఇక మహిళా టీచర్ల సంభాషణ కూరగాయల దగ్గర నుంచి చీరల దాకా కొనసాగుతోంది. ఒక్కొక్క టీచరు అయితే ఒక్క అర్ధగంట సార్, రొయ్యలకు మేతవేసి వస్తానని, ఇంకొక టీచరు తన ప్రయివేటు స్కూలు దాకా వెళ్లి వస్తానని చెప్పడం, చెక్కేసుకోవడం పరిపాటి అయింది. రాష్ట్ర వ్యాప్తంగా కాలక్షేపతంతుగా మారిన టిసి సెంటర్లను రాష్ట్ర చదువుల మంత్రి ఒక్కసారి పరిశీలిస్తే లొసుగులన్నీ బయటపడతాయి.

## స్పీకర్

మొదటి పేజీ తరువాయి

ఈ పార్టీ, ఆ పార్టీ అనే తేడా లేకుండా శాసన సభ్యులందరూ ఆయన పట్ల అభిమానం పెంచుకుంటున్నారు. ఆయనకు అసెంబ్లీలో ఒక అనధికార అభిమాన సంఘం ఏర్పడింది అనడం అతిశయోక్తి కాదు. తమకు దక్కే రాజకీయ అవకాశాలను ఉత్తమ సంస్కారం కల్గిన వారు ఎంతగా సద్వినియోగం చేసుకుంటారోననేందుకు సురేష్‌రెడ్డి ఒక ఉదాహరణగా మిగులుతారు.


**ఆఫీసులకు బాడుగకు**

ఇందిరాభవన్ ప్రక్క సందులో డాక్టర్ టి. కోటేశ్వరరావు గారి క్లినిక్ మిద్దె మీద క్రొత్తగా నిర్మించినది Ist Floor - 1250చ.అ., IInd Floor - 1250చ.అ. మొత్తంగా కాని, విడిగా కాని ఆఫీసులకు, కంప్యూటర్ సెంటర్లకు, కోచింగ్ సెంటర్‌లకు బాడుగకు ఇవ్వబడును. వెంటనే చేరవచ్చును.

వివరములకు

డి.కన్నయ్య, ప్రమోటర్

సెల్: 92464 34222, ఫోన్: 2314305, 3115994



# ప్రథమ వర్ధంతి



కీ॥శే॥ కాటంరెడ్డి వెంకటరామిరెడ్డి

నిరాడంబరుడు, స్నేహశీలి

మా తండ్రి

**కాటంరెడ్డి వెంకటరామిరెడ్డి** గారిని

సంస్మరించుకుంటూ, ఆ పుణ్యమూర్తికి మా నివాళి... వారి

**ప్రథమ వర్ధంతి**

తే 17.07.2004ది శనివారం పడుగుపాడులోని

మా స్వగృహమునందు జరుగును

కుమారులు:

**కాటంరెడ్డి పట్టాభిరామిరెడ్డి**

**కాటంరెడ్డి శివకుమార్‌రెడ్డి**

## సినిమా

# సల్మాన్! అచ్ఛా బచ్ఛా

ఐశ్వర్యరాయ్ మొదలు పలువురు హీరోయిన్లు సల్మాన్‌ఖాన్ రాలుగాయి లీలలకు కాలు గాలిన వారే. సల్మాన్‌ఖాన్ సినిమాలో కొత్తగా ఏ హీరోయిన్ ఎంపికయినా ఆ అమ్మాయి వంక అదోలా చూసేవాళ్లు బాలీవుడ్‌లో చాలామందే వున్నారు. అయితే మాజీ మిస్ వరల్డ్ ప్రియాంకచోప్రా మాత్రం సల్మాన్ చాలా మంచి బాలుడని కాండక్ట్ సర్టిఫికెట్ ఇస్తుంది. ముజ్‌సే షాదీ కరోగి చిత్రంలో సల్మాన్ సరసన కథానాయికగా నటిస్తున్న

### ప్రియాంక గోము

ప్రియాంక అతనితో కలసి షూటింగుల్లో పాల్గొనడం చాలా కంఫర్టబుల్‌గా వుందంటోంది. సల్మాన్‌తో కలసి నటించాలంటే హీరోయిన్లు కొంత వత్తిడిని ఎదుర్కొంటారు కదా... మీకు అలాంటి అనుభవం ఎదురయ్యిందా అనడిగితే అవన్నీ మీడియా సృష్టించిన అపవాదులండీ... సల్మాన్‌తో నేను ఫస్ట్ టైమ్

తొరవ 11వ పేజీలో

# కరీనా క“పూర్” కాదట

అందాలన్నీ వెండి తెరపై ప్రదర్శించి ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకొన్న కరీనా నటించిన ఎక్కువ చిత్రాలు అపజయం పాలయ్యాయి. ఈ విషయాన్ని ఆమె వద్ద ప్రస్తావిస్తే సినిమా ఫ్లాప్‌కు నాకు సంబంధం లేదు. బాక్సాఫీసు దగ్గర చిత్రం ఫ్లాప్ అయిందంటే - అందులో నా బాధ్యత ఎంత వరకు?

### ఫ్లాపులపై భాష్యం

ఇటీవల ఒక సర్వే చేశారు. భారతదేశంలోనూ ఎబ్రాడ్‌లోనూ ఈ మధ్య కాలంలో 'టాప్' హీరోయిన్స్‌గా వెలిగిన వాళ్లు ఎవరని? శ్రీదేవి, మాధురీదీక్షిత్, కరిష్మాకపూర్, కరీనాకపూర్ అంటూ తేలింది. బాలీవుడ్‌లో వీళ్ల ఛార్మింగ్ తగ్గదని ఈ సర్వే తేల్చింది. కరీనా చీరలో హాట్ కాస్ట్యూమ్స్‌లోనూ కన పడుతుంది. అది పాత్రలను బట్టేనని తనకు తానుగా సొత్కర్ష చెప్పుకొంది.



'సూర్యం'లో సెలీనా జెట్లీ, విష్ణువర్ధన్‌బాబు

# తెలుగువారికి చూపిస్తా

బాలీవుడ్‌లో బికినీ భామగా పేరు గాంచిన సెలీనా జైట్లీ, నటుడు మోహన్ బాబు సొంత బ్యానర్ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్‌లో ఆయన కొడుకు విష్ణువర్ధన్ బాబు హీరోగా నటిస్తున్న చిత్రంలో హీరోయిన్‌గా బుక్కయ్యింది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన సెలీనా తెలుగు తెరపై తనకంటూ ఒక ముద్ర వేసుకోవాలన్న ఆలోచన వుందంది. తెలుగులో భారీ రేంజ్ సినిమాల్లో మాత్రం నటిస్తా; మోహన్

### సెలీనా ఔదార్యం

బాబు చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తి. ఆయన సినిమాలో చేయడం నిజంగా నాకు వరమే. క్రమశిక్షణ విషయంలో నాదీ అదే తరహా మనస్తత్వం అంటున్న సెలీనా; తెలుగు తెరపైనా అందాలు పరవడానికి తనకే మాత్రం అభ్యంతరం లేదంటుంది.

### తాజ్‌మహల్ నన్ను ఆకర్షించింది

అక్బర్‌ఖాన్ హిందీలో తీస్తున్న తాజ్‌మహల్ చిత్రం నిరంతరం వార్తల్లో వుంటుంది. మూడేళ్లుగా ఈ సినిమా కోసం అక్బర్‌ఖాన్ కష్టపడుతున్నాడు. ఇంత కష్టపడి ఈ సినిమాను ఎందుకు తీస్తున్నారంటే తాజ్‌మహల్ సౌందర్యం నన్నెప్పటి నుంచో ఊరిస్తూ వుంది. నాకు సంబంధించినంత వరకు అది సమాధి కాదు. అదొక కుటుంబ గాథ. అది కేవలం ప్రేమ స్మృతే కాదు. విషాద చిహ్నం. అంతే కాదు, అన్న దమ్ములను విడదీసిన రాజ్య రక్తకాంక్షకు నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి వైవిధ్య నేపథ్యమే తాజ్‌మహల్ చిత్రం రూపొందించే దిశగా నన్ను ప్రేరేపించింది. ఇక ముందు తరాల వారు రెండు తాజ్‌మహల్లను తలచు కోవాలని నా కోరిక. ఒకటి ఆగ్రాలో వున్నది. రెండవది నా తాజ్ మహల్ చిత్రం అని చెబుతున్నప్పుడు అక్బర్‌ఖాన్ మాటల్లో ధృడ సంకల్పం ధ్వనించింది.

# అభి“షేక్” లవ్ షాక్

తెలుగులో ఒకటి రెండు చిత్రాల్లో నటించిన ప్రీతీజింతా ఈ మధ్య అభిషేక్ బచ్చన్‌తో రాసుకొని, పూసుకొని తిరుగుతుందని వార్తలు వినవస్తున్నాయి. అభిషేక్ తరచూ ప్రీతి నటిస్తున్న సినిమా సెట్స్‌కు వచ్చి వెళ్తున్నాడనీ, ఇద్దరూ ముంబై సబర్బన్‌లో వున్న సౌత్ రెస్టారెంట్‌లో కలుసుకొంటున్నారనీ వచ్చిన వార్తలను ప్రీతి ఖండిస్తుంది. సౌత్ రెస్టారెంట్‌కు నేను వెళ్లి చాలా కాలమైంది. ఊర్మిళ బర్త్‌డే పార్టీ జరిగినప్పుడు వెళ్లాను. అక్కడ కలిసిన అభిషేక్‌ను

### ప్రీతి కబుర్లు

అందరిలాగే మామూలుగా విష్ చేశాను. దానికి ఇన్ని పెడార్థాలు తీస్తారా అంటోంది. ఇందులో నిజం లేనప్పుడు ఈ విషయాన్ని ఇంతటితో వదిలెయ్యవచ్చు కదా అంటే... ప్రీతి మాత్రం చాలా పట్టుదలగా వుంది. ఎందుకు వదలాలి? అందుకే ఈసారి ఏదైనా ఫంక్షన్‌లో నాకు, అభిషేక్‌తో ఎలాంటి ఎఫైరూ లేదని వ్రాసిన టీషర్టు వేసుకొని, అందరికీ కనిపించేలా తిరగాలనుకొంటున్నానని వివరించింది.

# మేము ఆట బొమ్మలం

తెలుగులో హీరోయిన్ అంకిత పోషించినవన్నీ గ్లామర్ పాత్రలు. విజయేంద్రవర్మ సినిమా షూటింగ్ గ్యాప్‌లో ఇదే విషయాన్ని ఆమెనడిగితే తొలి చిత్రం లాహిరి... లాహిరి... లాహిరిలో గ్లామర్ పాత్ర పోషించాను. ఆ తర్వాత సింహాద్రిలో అటువంటి పాత్రే దొరికింది. అందరూ దొంగలే సినిమాలో

### అంకిత చెప్పిన నిజం


కిరణ్‌రాథోడ్‌తో పోటీ పడమన్నారు. పడ్డాను అంతే; విజయేంద్ర వర్మ చిత్రంలోనూ నా పాత్ర గ్లామర్ పంథాలోనే కొనసాగుతుంది. ఇప్పటి సినిమాల్లో హీరోయిన్లు గ్లామర్ బొమ్మలైనప్పుడు ఇటువంటి పాత్రలు పోషించక తప్పదంటుంది.

### బ్రేక్ రావాలంటే ఏమి చెయ్యాలి

తెలుగులో ప్రేమకథ చిత్రం ద్వారా పరిచయమై బాలీవుడ్‌లో స్థిరపడిన అంత్రామాలి కేవలం రాంగోపాల్ వర్మ

తొరవ 11వ పేజీలో

సంస్మృతి



కీ.శే. కలవకూరు వెంకటరెడ్డి గారు

మా ఇంటి దివ్యజ్యోతి, మా ఆత్మబంధువు,
పేద ప్రజల జీవనజ్యోతి, ఈనాటి మా అభివృద్ధికి కారకుడు
కె.వి.ఆర్.
కలవకూరు వెంకటరెడ్డి గారి
ఇరవై తొమ్మిదవ వర్ధంతి
(20.07.2004తేది)
సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము
కె.వి.ఆర్. బ్రదర్స్ & సన్స్

Registered : RN 1156757 No. PMG / VJ / 9 - 8 / 03


# ప్రథమ వర్ధంతి



జననం
18.8.1916

మరణం
27.7.2003

రిటైర్డ్ జిల్లా జడ్జి స్వర్గీయ వేమిరెడ్డి పోలారెడ్డి గారి భార్య
మా అభ్యున్నతికి కారకురాలు మా తల్లి

## శ్రీమతి వేమిరెడ్డి శ్రీదేవమ్మ గారు

పరమ పదించి 15.7.2004తేదికి సంవత్సరం నిండుతుంది. ఈ సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ...
వారి పవిత్ర ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**కుమారులు**

**వేమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి** (న్యూయార్క్ మునిసిపల్ కార్పొరేషన్)
**వేమిరెడ్డి భాస్కరరెడ్డి** (బ్యాంక్ ఆఫీసర్, న్యూయార్క్)
**డాక్టర్ వేమిరెడ్డి నందకుమార్‌రెడ్డి** (ప్రైవేట్ ప్రాక్టీషనర్, అమెరికా)
**డాక్టర్ వేమిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి** (సైకియాట్రిస్ట్, అమెరికా)
**వేమిరెడ్డి బాలకృష్ణారెడ్డి** (కార్పొరేషన్ బ్యాంక్, హైదరాబాద్)

**కుమార్తెలు - అల్లుళ్ళు**

**డాక్టర్ రాజేశ్వరి దేవి** (హిమాలయా ఇన్‌స్టిట్యూట్, రుషికేష్)
**సరస్వతి** - **వి.బలరామిరెడ్డి** (ఇంజనీర్, ట్రాన్స్‌కో)
**పద్మావతి** - **పడాల రామిరెడ్డి** (రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ)
**ఊర్మిళ** (లైబ్రేరియన్, ఉస్మానియా యూనివర్సిటీ) - **వి.రామిరెడ్డి** (ప్రొఫెసర్, లైబ్రరీ సైన్స్, సెంట్రల్ యూనివర్సిటీ)
**మనోరమ** - **ఎం.వి.ఎస్.రెడ్డి** (అమెరికా)
**నిర్మల** - **పి.రంగారెడ్డి** (ఫార్మాస్యూటికల్స్)

**మరియు మనుమలు, మనుమరాండ్రు**

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore